

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 241 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 28, జూలై 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# విద్వేష వీరమల్లు

## జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' హిట్టా, ఫట్టా అన్నది కాదు. బాధ్యతాయుత స్థానంలో వున్న వ్యక్తి ఏ సందేశం ఇచ్చారన్నది ముఖ్యం. సందేశాత్మక, కుటుంబ చిత్రాల నిలయంగా భాసిల్లిన తెలుగు చిత్ర పరిశ్రమలో ఇలాంటి ప్రమాదకర చిత్రం రావడం, అందులో ఉప ముఖ్యమంత్రి స్థానంలో వున్న వ్యక్తి నటించడం రానున్న ప్రమాద ఘంటికలకు సంకేతం. విద్వేషాగ్నులు రగిలించే ఈ సినిమాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు, కాంగ్రెస్ ఏలుబడిలో వున్న తెలంగాణలో కూడా టికెట్ల ధరలు పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడంలో అంతుచిక్కని ఆంతర్యం ఏమిటో? ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన 'హరి హర వీరమల్లు' సినిమా అనేక వాయిదాలు పడుతూ ఎట్టకేలకు గురువారం విడుదలైంది. ఆయన అభిమానుల్లో జోష్ పెంచినట్లు లేదు. గత కొంత కాలంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతున్న మాటలను, అనుసరిస్తున్న విధానాలను గమనిస్తున్న వారు ఊహించినట్లుగానే ఈ చిత్రం చారిత్రాత్మకం కాదు, మత విద్వేషాగ్నుల వ్యాప్తిలో భాగమని తేలిపోయింది. తన అభిమానులకన్నా తెలుగు ప్రేక్షకులకన్నా ప్రస్తుతం తాను ఆరాధిస్తున్న ఆర్.ఎస్.ఎస్ ను ప్రసన్నం చేసుకోవడానికే ఈ సినిమాలో నటించారా అనే అనుమానాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల యువతలో క్రేజ్ వున్న పవన్ కల్యాణ్ బిజెపి నాయకుల చెలిమితో మత విద్వేషకారుడుగా దిగజారిపోవడం మాత్రం విషాదకరం, భవిష్యత్తుకు ప్రమాదకరం. చరిత్రలోని స్థలాలు, కొందరు వ్యక్తుల పేర్లతో కల్పితమైన సంఘటనలను మతం కోణంలో చూపడం వెనుక రాజకీయ ఎజెండా వుంది. అధికారం కోసం కాదు మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రశ్నించడం తన సిద్ధాంతమని చెప్పుకున్న పవన్ కల్యాణ్ గత కొంతకాలంగా తానే ప్రశ్నగా మారిపోతున్నారు. తాను గతంలో మాట్లాడిన మాటలకు తానే జవాబు చెప్పుకోవలసిన స్థితికి చేరుకున్నారు. ఆయనలో గందరగోళం కేవలం వ్యక్తిగతమే అయితే చర్చ అక్కర్లేదు. కానీ ఆయన రెండు రకాలుగా సమాజాన్ని, ముఖ్యంగా యువతను ప్రభావితం చేసే స్థానాల్లో వున్నారు. ఒకటి ఆయన ప్రముఖ సినీనటుడు, రెండు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి. ఆయన చేసే నటన, చెప్పే మాట, తీసుకునే ప్రతి నిర్ణయం సమాజంపై ప్రభావాన్ని కలిగిస్తుంది. అలాంటి వ్యక్తి మరింత బాధ్యతాయుతంగా వుండాలి. అలా వుండాలని ఆయన అభిమానులు కోరుకుంటారు. అందుకే కుల, మత, ప్రాంత, లింగ బేధాలకు ఆతీతంగా తల్లిదండ్రుల కంటే, బిడ్డల కంటే సినిమా హీరోలనే ఎక్కువగా అభిమానిస్తారు. తమ కష్టార్జితాన్ని ధారపోస్తారు. ఇలాంటి అభిమానులే పవన్ కల్యాణ్ లాంటి వారి ఉన్నతికి పునాదిరాళ్ళు. అలాంటి

- మిగతా 4లో..



# స్కూల్ వాష్‌రూమ్‌లో 14 ఏళ్ల బాలుడిపై లైంగిక దాడి

**సెంట్రల్ ఢిల్లీలోని ఓ స్కూల్‌లో ఘటన**

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**పోక్సో చట్టం కింద కేసు నమోదు**

**బాలుడిపై లైంగికదాడి జరిగినట్టు వైద్యుల నిర్ధారణ**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ స్కూల్‌లో 14 ఏళ్ల బాలుడిపై జరిగిన లైంగికదాడి ఘటన కలకలం రేపుతోంది. సెంట్రల్ ఢిల్లీలోని ఓ స్కూల్ వాష్‌రూమ్‌లో ఈ దారుణం జరిగింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 24న ఈ ఘటన జరగ్గా పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. బాధితుడికి వైద్య పరీక్షలు నిర్వహించి, కౌన్సెలింగ్ అందించారు. 24న సాయంత్రం 4:43 గంటల సమయంలో పోలీసులకు ఒక పీసీఆర్ కాల్ వచ్చింది. స్కూల్ వాష్‌రూమ్‌లో 14 ఏళ్ల బాలుడిపై లైంగిక దాడి జరిగినట్టు కాలర్ సమాచారం అందించాడు. పోలీస్ బృందం వెంటనే స్కూల్‌కు చేరుకుంది. అయితే, అంతకుముందే ఇద్దరు పిల్లల తల్లిదండ్రులు వారితో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. బాధితుడికి కౌన్సెలింగ్ సెషన్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. డాక్టర్ నుంచి మెడికో-లీగల్ సర్టిఫికెట్ అందిన తర్వాత బాలుడిపై లైంగిక వేధింపులు జరిగినట్టు పోలీసులు ధ్రువీకరించారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

**ఢిల్లీలో పెరుగుతున్న పోక్సో కేసులు**

ఢిల్లీలో మైనర్లపై లైంగిక వేధింపులు ఆరోపణలతో సగటున రోజుకు ఐదుగురు వ్యక్తులు అరెస్టు అవుతున్నారు. ప్రతి రోజు దాదాపు నాలుగు కేసులు పోక్సో చట్టం కింద నమోదవుతున్నాయి. ఈ గణాంకాలు పిల్లలపై జరుగుతున్న నేరాల తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ ఘటనపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# రాజీనామాపై మరోసారి స్పందించిన రాజాసింగ్


**ఇటీవలే బీజేపీకి గుడ్ బై చెప్పిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

**తన రాజీనామా వెనుక ఎలాంటి కుట్రలేదని వెల్లడి**

**అన్నీ ఆలోచించే రాజీనామా చేశానని స్పష్టీకరణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాదులోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని వెల్లడించారు. తాజాగా ఆయన తన రాజీనామాపై మరోసారి స్పందించారు. తన రాజీనామా వెనుక ఎలాంటి కుట్ర లేదని స్పష్టం చేశారు. ఎవరి వల్ల పార్టీకి డ్యామేజి జరిగిందో, ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానానికి చెప్పడానికి ప్రయత్నించానని వెల్లడించారు. లక్షల మంది కార్యకర్తలు బీజేపీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఒక యోధుడు కావాలి అని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తనకు ఫోన్ చేయలేదని, ఆయన ఫోన్ చేసేంతటి పెద్ద వ్యక్తిని కానని రాజాసింగ్ అన్నారు. తాను మళ్లీ బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నానని, అందుకే కార్యకర్తల బృందాన్ని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపానని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. తాను అన్ని విధాలుగా ఆలోచించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.





## బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

4

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

**ఈ ఉదయం పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్**

**సీఎం నివాసంలో బాంబు పెట్టామన్న అజ్ఞాత వ్యక్తి**

**భారీ ఎత్తున తనిఖీలు చేసిన పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్**

**ఏమీ లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం**

**బెదిరింపు కాల్ పై దర్యాప్తు**

4



## ఛత్తీస్ గఢ్‌లో మరో ఎన్ కౌంటర్

**నలుగురు మావోల మృతి**

**బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు**

**మృతులపై రూ.17 లక్షల రివార్డు**

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

4

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# భూ భారతి దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలి





**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేసిన తర్వాత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం హసన్ పర్తి, కమలాపూర్ తహసిల్దార్ కార్యాలయలలో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసిన భూభారతి దరఖాస్తులను గురించి స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్ ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ పూర్తయిన వెంటనే సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చల్లా ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గురుకుల విద్యాలయం సందర్శన..**

హసన్ పర్తి ఎర్రగట్టు గుట్ట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వంటగదిని తనిఖీ చేసి విద్యార్థినులకు వండుతున్న భోజన పదార్థాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేశారు.

**పరీక్షా కేంద్రం సందర్శన..**

హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి వాటి వివరాలను అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

**సిహెచ్ సి ఆస్పత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**

కమలాపూర్ మండల కేంద్రంలోని సిహెచ్సి ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి సేవలు, ఆస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్లతో వైద్య సదుపాయాలను అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సిహెచ్సి ఆసుపత్రి వైద్యులు డా. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# రజకుల అభివృద్ధికై మేధావి వర్గాలు కృషి చేయాలి

**వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంఘం సభ్యులు చిట్యాల బిక్షపతి**

**హన్మకొండ జిల్లా(హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

రజకుల సాంఘిక, రాజకీయ అభివృద్ధికై సమాజంలో ఉన్న మేధావులైన రజకులు కృషి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంఘం సభ్యులు చిట్యాల బిక్షపతి కోరాడు. ఆదివారం హసన్పర్తి ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో పదవి విరమణ చేసిన రజక సభ్యులకు, భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నికైన రజకుల సోదరులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అందుకు మేధావులైన రజకులు వారికి తోడ్పాటు అందించాలని కోరాడు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 ఏళ్ల పాటు విధులు నిర్వహించి సమాజానికి సేవ చేసిన రజకులు పదవి విరమణ పొందిన తర్వాత రజకుల అభివృద్ధికై వారి సమయాన్ని కేటాయించాలని ఆయన సూచించాడు. రజకులు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయంగా పోటీలో ఉండాలని వారికి గ్రామంలో ఉన్న రజకులు ఒక తాటిపైకి వచ్చి తోడ్పాటు అందించాలని కోరాడు. ఆదర్శ రజక సహకార సంఘం హసన్ పర్తి సంఘం అధ్యక్షుడు గోపరాజు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న రజకులు ఐకమత్యంతో పార్టీలకతీతంగా పనిచేసే రజకులను ప్రోత్సహించాలని సూచించాడు. రాజకీయ పార్టీలు సైతం జనాభా ప్రాతిపదికన రజకులకు సరైన అవకాశాలను కల్పించాలని ఉదయ్ సూచించాడు ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం చేసి విరమణ పొందిన ఎలుక రాజు సాంబయ్య, గోపరాజు కుమారస్వామి, గోపరాజు సారయ్య, గోపరాజు సుధాకర్ లతోపాటు భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులైన పాలడుగుల ఆంజనేయులు, ఓరుగంటి పూర్ణచందర్ లను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ రజక సహకార సంఘం సభ్యులు గుడికందుల కుమారస్వామి, ఎలుక రాజు కుమారస్వామి, తంగళ్ళపల్లి సారయ్య, గోపరాజు కనక స్వామి, ఎలుక రాజు సదానందం, తంగళ్ళపల్లి సాంబమూర్తి, గుడికందుల సురేష్, గోపరాజు యాదగిరి , గుడికందుల కనుక స్వామి(బ్యాంక్) తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంఘం సభ్యులు చిట్యాల బిక్షపతి




**హన్మకొండ జిల్లా(హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

రజకుల సాంఘిక, రాజకీయ అభివృద్ధికై సమాజంలో ఉన్న మేధావులైన రజకులు కృషి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంఘం సభ్యులు చిట్యాల బిక్షపతి కోరాడు. ఆదివారం హసన్పర్తి ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో పదవి విరమణ చేసిన రజక సభ్యులకు, భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నికైన రజకుల సోదరులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అందుకు మేధావులైన రజకులు వారికి తోడ్పాటు అందించాలని కోరాడు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 ఏళ్ల పాటు విధులు నిర్వహించి సమాజానికి సేవ చేసిన రజకులు పదవి విరమణ పొందిన తర్వాత రజకుల అభివృద్ధికై వారి సమయాన్ని కేటాయించాలని ఆయన సూచించాడు. రజకులు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయంగా పోటీలో ఉండాలని వారికి గ్రామంలో ఉన్న రజకులు ఒక తాటిపైకి వచ్చి తోడ్పాటు అందించాలని కోరాడు. ఆదర్శ రజక సహకార సంఘం హసన్ పర్తి సంఘం అధ్యక్షుడు గోపరాజు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న రజకులు ఐకమత్యంతో పార్టీలకతీతంగా పనిచేసే రజకులను ప్రోత్సహించాలని సూచించాడు. రాజకీయ పార్టీలు సైతం జనాభా ప్రాతిపదికన రజకులకు సరైన అవకాశాలను కల్పించాలని ఉదయ్ సూచించాడు ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం చేసి విరమణ పొందిన ఎలుక రాజు సాంబయ్య, గోపరాజు కుమారస్వామి, గోపరాజు సారయ్య, గోపరాజు సుధాకర్ లతోపాటు భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులైన పాలడుగుల ఆంజనేయులు, ఓరుగంటి పూర్ణచందర్ లను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ రజక సహకార సంఘం సభ్యులు గుడికందుల కుమారస్వామి, ఎలుక రాజు కుమారస్వామి, తంగళ్ళపల్లి సారయ్య, గోపరాజు కనక స్వామి, ఎలుక రాజు సదానందం, తంగళ్ళపల్లి సాంబమూర్తి, గుడికందుల సురేష్, గోపరాజు యాదగిరి , గుడికందుల కనుక స్వామి(బ్యాంక్) తదితరులు పాల్గొన్నారు.




# జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

జల్సాలకు అలవాటుపడి, సులువుగా సొమ్ము సంపాదించేందుకు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వారిని ఐనవోలు పోలీసులు అరెస్టు చేశారు.ఆదివారం పర్వతగిరి సిఐ. రాజగోపాల్, ఐనవోలు ఎస్సై పస్తం.శ్రీనివాస్ తెలిపిన వివరాలు వెల్లడించారు. పడమర కోట వరంగల్ కు చెందిన ముగ్గురు స్నేహితులు జి రోహిత్, బి. కార్తీక్,ఏం హర్షిత్ ముగ్గురు చిన్నచిన్న పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో సిగరెట్లు, మందు తాగుతూ జల్సాలకు అలవాటు పడిన వ్యక్తులు డబ్బుల గురించి ఎక్కడైనా జాతరలో బైక్స్ దొంగతనం చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకొని ఈ సంవత్సరం ఐనవోలు జాతర సంక్రాంతి పండుగ రోజున జాతర జరుగుతున్న రాత్రి సమయంలో అంగడిలో లాక్ వేసి పార్క్ చేసి ఉన్న మూడు బైకులను దొంగతనంగా తీసుకువెళ్లి అందులో ఒక బైక్ ని అమ్మి వేసి ఆ డబ్బులతో ముగ్గురు జల్సాలు చేసి మిగతా రెండు బైకులను వారే వాడుకుంటూ అట్టి బైకుల పైన ఆ ముగ్గురు నేరస్తులు వర్ధన్నపేట వైపు వెళుతుండగా పున్నెలు క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని గమనించి పారిపోతుంటే అనుమానం వచ్చిన పోలీసులు వారిని పట్టుకుని విచారించగా వారు చేసిన నేరాన్నీ ఒప్పుకున్నారు.వారి వద్ద నుండి రెండు బైక్ లను,మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

# కొప్పూరు - కొత్తపల్లి బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భీమదేవరపల్లి మండలం కొప్పూరు నుండి కొత్తపల్లి రోడ్డు వరకు రూ. 329 లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీరాజ్ అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి బ్రిడ్జిని ప్రారంభించారు. అదేవిధంగా కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద త్రిశూలం చౌరస్తా కు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

**కన్నాయిగూడెం ఎస్సై ఈ.వెంకటేష్**

**కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్**

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కన్నాయిగూడెం ఎస్ఐ ఈ వెంకటేష్ ఆద్వర్యంలో గుట్టల గంగారం, తూపాకుల గుడెం బ్యారేజి వద్ద పోలిసులు విస్తృతంగా తనిఖీ చేసారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చెస్తూ. అలాగే గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దు, అటవీ సమీప ప్రాంతాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,ఈ నెల ఇరవై ఎనిమిది నుండి ఆగస్టు మూడవ తారీఖు వరకు మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా.. తనిఖీలను ముమ్మరం చేశారు. చత్తీస్‌గఢ్ నుండి కన్నాయిగూడెం వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసీ అనుమానాస్పద వ్యక్తులను విచారించి వదిలేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించమని ఎస్సై వెంకటేష్ తెలిపారు.



## కాకతీయ వెంటేజ్ బీ కే ఆర్ ఎనక్లేవ్ కాలనీ నీ సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

కూడా లేఅవుట్ లో మిషన్ భగీరథ, కరెంటు సమస్యను త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్పర్తి కాకతీయ వెంటేజ్ బీ కే ఆర్ ఎనక్లేవ్ కూడా లేఅవుట్ ను సందర్శించి వారి సమస్యలైన మిషన్ భగీరథ నీళ్లు, కరెంట్, తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం కాకతీయ వెంటేజ్ బీ కే ఆర్ ఎనక్లేవ్ కూడా లే అవుట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఎస్సి డిపార్ట్మెంట్ నాయకులు పులి అనిల్ కుమార్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, బి కే ఆర్ ఎనక్లేవ్ అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి నాగరాజు కుటుంబానికి అండగా అతని కాలనీ మిత్రులు



**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

మంచితనానికి మారుపేరు, అందరి తలలో నాలుకలా అందరితో కలిసి స్నేహ పూర్వకంగా ఉండడంలో మెట్టుపల్లి నాగరాజు అందరివాడు. అతి చిన్న వయసులో అనారోగ్య కారణాలతో ఇటీవల అకాల మరణం చెందిన కీ శే.మెట్టుపల్లి నాగరాజుకి వారి కాలనీలో మిత్రులంతా కలిసి ఒక క్వింటాల్ 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు అందరితో కలిసి ఉన్నటువంటి క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం కిషోర్, గుర్రం కిషోర్ సాంబయ్య, జనగాని గోపి, జక్కు గోపీ, గుర్రం శ్రీనివాస్ సుభాష్, గుర్రం రాజు (వీఆర్ఓ), మేడిపల్లి అనిల్, గుర్రం శివ - సాయిలు, దేశిని నాగరాజు, గుర్రం శ్రీకాంత్, వంగ సురేష్ స్రవంతి, పల్లెల శ్రీను, గుర్రం కిరణ్ (ఎఫ్ఎ), గుర్రం కిరణ్ హెచ్పి పెట్రోల్ బంక్, పల్లెల రాజు, దూలం నిరంజన్, గుర్రం మహేష్, గుర్రం రాజు (టాక్టర్), గుర్రం రంజిత్, జక్కు మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్తిలో జడ్.పి.హెచ్.ఎస్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాజీపేట మండలం కొండపర్తి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరి పాఠశాలలో గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరపు రాం చందర్ రావు ఆధ్వర్యంలో 1986 - 1987వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. గత స్మృతులను నెమరు వేస్తూ 38 సంవత్సరాల తరవాత జడ్.పి.హెచ్.ఎస్ లో కలుసుకోని జ్ఞాపకాలతో చిన్నపిల్లల, ఆడుతూ, పాడుతూ వారి వారి హోదాలను మర్చిపోయి చిన్ననాటి, జ్ఞాపకాలను, గుర్తు చేసుకుంటూ, స్కూల్ లో క్లాస్ లో చేసిన చిలిపిచేష్టలు, కోతి గంతులు, టీచర్స్ క్లాస్ రూమ్ లో చదువక పోతే బెంచ్ ఎక్కించడం లాంటివి గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. అక్కడికి చేరుకున్న మిత్రులందరూ కుటుంబాలతో కలిసి మెలిసి ఆనందోత్సవాలతో పాలుపంచుకున్నారు. అనంతరం వారికి విద్యానదించిన గురువులు, మిత్రులు కొందరు పరమపదించగా వారికి మౌనం పాటిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో 1986 - 1987వ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వరంగల్ హనుమకొండ జిల్లాలను ఒకే జిల్లాగా కలిపి ఉత్తర తెలంగాణ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దండి







పౌర సమాజం డిమాండ్

**గ్రేటర్ వరంగల్ జై భీమ్ న్యూస్**

హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హొటల్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన చర్చా వేదికలో జాతీయ పార్టీల జిల్లాల నాయకులు, పుర ప్రముఖులు మేధావులు పాల్గొన్నారు. సభకు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షత వహించగా పుల్లూరు సుధాకర్ ప్రారంభ ఉపన్యాసం చేసారు. వరంగల్ హనుమకొండ రెండు పరస్పర పూరకాలని రాష్ట్ర అభివృద్ధిలో వరంగల్ ఆరు జిల్లాలన్నీ వెనుకబడి పోయాయని రాజకీయ నాయకులు చొరవ చూపాలని అన్నారు. వరంగల్, హనుమకొండ లు ఒకదాని అభివృద్ధితో మరొకటి ముడిపడి ఉన్నాయన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాను అభివృద్ధి కాకుండా రాజకీయ చైతన్యం ఎదగకుండా గత పాలకులు విభజించారని అన్నారు. పౌర సమాజం చైతన్యంతో హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో కలపాలన్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లాగా మార్చాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వాలని మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వాసులు వరంగల్ జిల్లా గతం, వర్తమానం, భవిష్యత్తు ను గుర్తుంచుకోవాలని దాని రాజకీయ చైతన్యాన్ని ఉనికిని చరిత్రను అభివృద్ధి గతిని కాపాడుకోవాలని గత పాలకులు జిల్లాను ఆశాస్త్రీయంగా విభజించి అభివృద్ధిని అడ్డు కున్నారన్నారు. సీనియర్ రాజకీయ నాయకులు సామాజిక విశ్లేషకులు కన్నెపల్లి రాజయ్య యాదవ్ మాట్లాడుతూ గత పాలకులు కొంటెతనంతో కుట్రబుద్ధితో వరంగల్ ఉమ్మడి జిల్లాను అశాస్త్రీయంగా విభజించి దీని సమగ్ర అభివృద్ధిని అడ్డుకున్నారనీ అన్నారు. అన్ని జిల్లాల కంటే వరంగల్ నగరం వెనుకబడిందన్నారు. వరంగల్ వాసులు పట్టాదారులని హనుమకొండ వాసులు ఉమ్మడి రాష్ట్రంలో చుట్టు ప్రక్కల నాలుగు జిల్లాల నుండి వలస వచ్చినవారని గుర్తుంచుకోవాలని అన్నారు. వరంగల్ వ్యాపార పారిశ్రామిక కేంద్రమని హనుమకొండ ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల కేంద్రమని అర్థం చేసుకోవాలన్నారు. వరంగల్, హనుమకొండ విభజించడం వలన వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఉన్న న్యాయ వ్యవస్థ తన శక్తిని కోల్పోయిందని అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలపడమే ఏకైక మార్గమని అన్నారు. జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజలలో గూడు కట్టుకొని ఉన్నదని అన్నారు. సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పరిసరాల ప్రాంతాల్లో వివిధ రకాల పరిశ్రమలను అభివృద్ధి చేయాలని రెండు జిల్లాలను కలపాలని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నదని వరంగల్ హనుమకొండ జిల్లాలను కలపడం ప్రజల కోరిక అని భాజపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలను కలిపి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు నూనె అప్పారావు అన్నారు. సీనియర్ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు అబూబకర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు రెండు జిల్లాలను కలపడానికి ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ నాయకత్వం సహకరిస్తుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు చరిత్రకారుడు ప్రొఫెసర్ విజయబాబు మాట్లాడుతూ ప్రపంచ గుర్తింపు పొందిన చరిత్ర సంస్కృతి కలిగిన వరంగల్ ట్రైసిటీని ఒకే జిల్లాలో తిరిగి నిర్మాణం చేయడం ఆ విధంగా అభివృద్ధి చేయడము అవసరమన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్ అడ్వకేట్, ప్రముఖ రచయిత తెలంగాణ మేధావి పొట్టపల్లి శ్రీనివాసరావు వరంగల్ జిల్లా ప్రాధాన్యతను పునరుద్ధరించాలనీ అన్నారు. డాక్టర్ చింతం ప్రవీణ్ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యాపకులు మాట్లాడుతూ రెండు జిల్లాల కలిపి వరంగల్ జిల్లాగా మార్చడానికి ముందు ఈస్ట్ వరంగల్ అభివృద్ధి ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలని కోరారు. ప్రముఖ విద్యావేత్త గంటా రామ్ రెడ్డి మాట్లాడుతూ పౌర సమాజం వివేకవంతంగా ఆలోచించి విభజించబడిన పట్టణాన్ని తిరిగి ఒకే జిల్లాగా మార్చాలని కోరారు. వరంగల్ పారిశ్రామికంగా వ్యాపార పరంగా అభివృద్ధి చెందిందని దానిని మరింత ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని కోరారు. చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ వరంగల్ తూర్పు అభివృద్ధి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలనీ అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రిటైర్డ్ అధ్యాపకులు బాబురావు, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మాజీ మంత్రి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ ఆదేశాల మేరకు ఆదివారం పెంబర్తి గ్రామంలో భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షులు కొయ్యడ గోపికృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హసన్పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ కందుకూరి చంద్రమోహన్, పెంబర్తి, గంటూరుపల్లి స్థానిక సంస్థల ఇంచార్జ్, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ చింత లక్ష్మణ్ యాదవ్, బిఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు చాతల్ల వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ ఈ దగా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బూటపు వాగ్దానాలు చేసి మాయమాటలతో గద్దెనెక్కి ప్రజా వ్యతిరేక పాలన చేపడుతున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు, స్థానిక ఎన్నికల పెంబర్తి, గుంటూరుపల్లి ఇంచార్జ్, చాతల్ల వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ ఉట్కూరీ సారయ్య, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు సౌరం నాగరాజ్, పింగిలి ఇంద్రసేనారెడ్డి, వార్డు మెంబర్లు, బోనగాని రాజు గౌడ్, తీగల చిరంజీవి గౌడ్, తీగల కుమార్ గౌడ్, యూత్ అధ్యక్షులు, బోనగాని చిరంజీవి గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు తాళ్ల పెల్లి గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సౌరం శరత్, బుర్ర సాయి శ్రీకాంత్, కోతి సుధాకర్ గౌడ్, సౌరం సదానందం, ఇల్లందుల నరేష్, శ్రీనాథ్ గౌడ్, మడిపల్లి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం భారత రాష్ట్ర సమితి పెంబర్తి గ్రామ శాఖ యూత్, సోషల్ మీడియా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షుడిగా బోనగాని కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర సాయి, సారం శరత్ సోషల్ మీడియా అధ్యక్షులుగా తాళ్లపెల్లి గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర సాయి శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరగింది.



## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వరకాంతం జంగారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన దేవాలయ కమిటీ

**చౌటుప్పల్:జై భీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ముదిరాజుల కులదేవత శ్రీ పెద్దమ్మ తల్లి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం 31.7.2025 న నిర్వహించడం జరుగుతున్న దేవాలయం తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మరియు శ్రీ ఆది మాసం దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డికి ఆహ్వాన పత్రికలు అందజేసిన దేవాలయం కమిటీ వారు అదేవిధంగా చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు జిన్నమొని రామకృష్ణ కానుగు జంగయ్య కాను యాదయ్య గట్టు సుధాకర్ చింతల్ నరసింహ గట్టు మల్లేష్ గట్టు లింగస్వామి సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి దోనూరి జంగారెడ్డి కొండ విజయ్ పాక రాము తదితరులు పాల్గొన్నారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విద్వేష వీరమల్లు

మొదటి పేజీ తరువాయి

పునాదులను ఎవరి మెప్పు కోసమో పెకలించుకోవడం విజ్ఞత కాదు.

**వీరమల్లు సినిమా కథ**

నదిలో కొట్టుకుంటూ వచ్చిన ఒక పిల్లాడిని ఒక కుటుంబం పెంచుకుంటుంది. మన రాష్ట్రంలోని పూర్వపు గుంటూరు జిల్లా, ప్రస్తుత పల్నాడు జిల్లా, బెల్లంకొండ మండలం కోళ్లూరు ప్రాంతాల్లో పెరిగిన ఈ పిల్లాడు దొంగతనంలో ఆరితేరతాడు. ఈ ప్రాంతాన్ని ఒక చిన్న రాజు పాలిస్తుంటాడు. ఇక్కడ వజ్రాలు వున్నాయని బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ అధికారులు అన్వేషణ చేయిస్తుంటారు. ఇక్కడ దొరికిన ఒక వజ్రాన్ని బ్రిటీష్ అధికారుల కన్నుగప్పి అతి చాకచక్యంగా దొంగిలించి తన రాజుకు ఈ పిల్లాడు చేరుస్తాడు. ఆ వజ్రం, ఆ వజ్రాన్ని దొంగిలించిన వాడి గురించి అలా అలా తిరిగి గోల్కొండ నవాబు దర్బారుకు చేరుతుంది. ఔరంగజేబు దగ్గర వున్న కోహినూర్ వజ్రాన్ని దొంగిలించి తెచ్చే బాధ్యత ఈ దొంగకు గోల్కొండ నవాబు అప్పగిస్తాడు. హైదరాబాద్ నుండి ఎర్రకోట పైకి తన మంది మార్బలంతో ఈ దొంగ వెళ్లే క్రమంలో ఔరంగజేబు హిందువులపై అనేక రకాల పన్నులు వేసి,చిత్రహింసలకు గురిచేసి, మత మార్పిళ్లకు పాల్పడుతున్న సంఘటనలు చూసి వాటిని ఈ దొంగ హీరో ప్రతిఘటించడం ఈ చిత్ర ప్రధాన కథ.

**చరిత్ర ఏం చెబుతుంది?**

కోళ్లూరు ప్రాంతంలో బ్రిటీష్ వారు చేసిన వజ్రాల పరిశోధనలో గనులలో పెద్ద వజ్రం బయటపడినట్లు చరిత్ర చెబుతుంది. దాని బరువు గురించి అనేక వాదనలు వున్నా స్థూలంగా 186 పాత క్యారెట్లు లేదా 38.2 గ్రాములు వున్నట్లు చరిత్రకారులు నిర్ధారించారు. ఈ వజ్రాన్ని మొదట ఢిల్లీ సుల్తాన్ అల్లాఉద్దీన్ ఖిల్జీ స్వాధీనం చేసుకున్నాడు.ఆ తర్వాత 1626లో బాబర్ వశమై 'బాబర్ వజ్రం'గా పేరు పొంది మొఘల్ ఆస్థానంలోకి చేరింది.మొఘల్ సామ్రాజ్య పతనావస్థలో దండయాత్రకు వచ్చిన నాదిర్ షా ఈ వజ్రాన్ని సొంతం చేసుకోవాలని ఎన్నో కుట్రలు పన్ని మహమ్మద్ షా నుండి దక్కించుకుని ఇ-నూర్ (కాంతి శిఖరం) అని అభివర్ణించాడు. దానికి ఆ పేరే స్థిరపడిపోయింది. ఇలా అనేక చేతులు మారి చివరికి బ్రిటన్ ఎలిజబెత్ రాణి కిరీటంలోకి చేరింది. అత్యంత కాంతివంతమైన కోహినూర్ వజ్రాన్ని తిరిగి మన దేశానికి ఇవ్వాలని 1947, 1953 సంవత్సరాలలో భారత ప్రభుత్వం బ్రిటన్‌కు విజ్ఞప్తి చేసినా ఇవ్వడానికి ఆ దేశ పాలకులు అంగీకరించలేదు. ఇప్పటికీ అక్కడే వుండిపోయింది. గత పదకొండు సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ఈ కోహినూర్ వజ్రం గురించి ఒక్కమాట మాట్లాడలేదు. వారికి మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్ ఎన్నడూ మాట్లాడలేదు. ఈ చిత్రంలో ఆ బ్రిటీష్ సామ్రాజ్యవాదం గురించి చూపలేదు (రెండవ భాగంలో వుందంటారేమో). వినోదం, విజ్ఞానానికి ఉపయోగ పడాల్సిన సినిమాలను ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాల్లో మత విద్వేషాలకు ఆర్ఎస్ఎస్, బిజెపి ఉపయోగించుకుంటున్నాయి. కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ, శంభాజీ, ఝాన్సీ, ఛావా లాంటి సినిమాలను ఈ లక్ష్యంతోనే తీశారు. ఇదే తరహాలో ఇటీవల తెలంగాణలో 'రజాకార్' వచ్చింది. ఇప్పుడు మన రాష్ట్రంలోకి 'హరి హర వీరమల్లు' రూపంలో ప్రవేశించింది. ఈ సంవత్సరం మార్చి నెలలో విడుదలైన 'ఛావా' సినిమా మహారాష్ట్ర లోని ఖుల్దాబాద్‌లో మత అల్లర్లకు కారణమైంది. ఆ వెంటనే స్థానిక బిజెపి ఎంపీ ఉదయన్ రాజ్ భోంస్లే ఆ ప్రాంతంలో ఉన్న ఔరంగజేబు సమాధిని ధ్వంసం చేయాలని డిమాండ్ చేశాడు. రాజకీయ ఎజెండాలో భాగమే ఈ తరహా సినిమాలు అనడానికి ఇంతకన్న సాక్ష్యం అక్కర్లేదు. ఇవన్నీ పవన్ కల్యాణ్‌కు తెలియవని అనుకోగలమా?

**అభ్యుదయ తెలుగు చిత్రసీమ..**

తెలుగు ప్రజల చరిత్రలో మన చిత్రసీమ అద్భుతమైన పాత్ర పోషించింది. 'భక్త ప్రహ్లాద'తో ప్రారంభమైన తెలుగు చిత్రాలు మొదటి పది సంవత్సరాలు పౌరాణిక కథల ఆధారంగానే వచ్చాయి. 1938-39 నాటికి గూడవల్లి రామబ్రహ్మం 'మాలపిల్ల' సినిమాతో అభ్యుదయ భావాలను చిత్రాల్లో పలికించడం ప్రారంభించారు. ఆ దశాబ్దం చివరిలో వచ్చిన 'వందేమాతరం,రైతు బిడ్డ,వర విక్రయం' లాంటి సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రజలు పట్టం కట్టారు. 1940-50 మధ్య 'భక్త పోతన,యోగి వేమన,త్యాగయ్య,పల్నాటి యుద్ధం,బాలనాగమ్మ కథ' 'కన్యాశుల్కం,లాంటి అనేక చిత్రాలు ప్రజల జీవితాలతో ముడివేసుకుపోయాయి, పండిత పామరులను మెప్పించాయి. ఆ తర్వాతి కాలంలో ప్రజానాట్య మండలి నుండి వచ్చిన డాక్టర్ రాజారావు 'పుట్టిల్లు'తో సినీ రంగ నడకను ఉరకలెత్తించారు. 'రోజులు మారాయి' 'పెద్ద మనుషులు', 'జయభేరి' లాంటి సినిమాలు తెలుగు నాట అభ్యుదయ భావాలను పెద్ద ఎత్తున వ్యాపింపచేశాయి. ఆ తర్వాతి కాలంలో అనేక పరిణామాలు చెంది దొంగ, ఖైదీ, రాక్షసుడు, పోకిరి,పోరంబోకు, గుడుంబా శంకర్,ఇడియట్ లాంటి పేర్లతో చిత్రాలు వచ్చాయి. ఈ క్రమంలో వచ్చిన 'హరి హర వీరమల్లు' సినిమా మతతత్వ భావజాలానికి పునాది వేయడానికి ప్రయత్నించింది. గత సంవత్సరన్నర కాలంగా పవన్ కల్యాణ్ ఆర్ఎస్ఎస్ ఎజెండాను భుజాన వేసుకున్నారు. స్వయం ప్రకటిత సనాతన ధర్మ పరిరక్షకుడు అయ్యారు. తిరుపతి లడ్డుతో మొదలు పహల్గాం ఉగ్రవాద సంఘటన వరకు ప్రతిదీ మత కోణంలో మాట్లాడుతున్నారు. ఇంతకంటే గట్టిగా మతోన్మాద భావజాలాన్ని మాట్లాడిన తాజా మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కాశ్మీర్ పూర్వ గవర్నర్ సత్యపాల్ మాలిక్, మాజీ ఎంపీ సుబ్రమణ్యస్వామి ఒకరేమిటి ఇలా అనేకమంది నాగపూర్ మూల విరాట్‌ల చేతిలో కరివేపాకు లేదంటే తమలపాకులుగా మారిపోయిన విషయాన్ని పవన్ కల్యాణ్ గుర్తించడంలేదు.చైతన్యానికి ప్రతీకలైన ఆంధ్రప్రదేశ్ రచయితలు,కళాకారులు, అభ్యుదయ,ప్రజాతంత్ర వాదులు సాంస్కృతిక రంగంలోకి జొరబడుతున్న మత విద్వేషాలను ఆదిలోనే ప్రతిఘటించాలి.అందుకు వారి కలాలు, గళాలు,కళలు ఉపయోగించాలి.

## రేవంత్ రెడ్డి గారిపై చేసిన అసభ్య వ్యాఖ్యలపై పాడి కౌశిక్ రెడ్డిని తీవ్రంగా తప్పుబట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి (జై భీమ్ న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆమె మాట్లాడుతూ "ప్రజల రుచికి విరుద్ధంగా,వ్యక్తిగత దూషణలతో రాజకీయాలను కలుషితం చేయడం ఎంతవరకు సమంజసం? ప్రజల కోసం 24 గంటలూ పనిచేసే ముఖ్యమంత్రివర్యులపై ఈ విధమైన విమర్శలు పూర్తిగా అన్యాయమైనవి, అవివేకపూరితమైనవి" అని పేర్కొన్నారు. తన రాజకీయ హేతువుల కోసం అసభ్యంగా మాట్లాడే అలవాటు ఉన్న కొంతమంది వ్యక్తులు పార్టీ గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని కాపాడేందుకు ఇటువంటి వ్యాఖ్యలపై పార్టీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ పార్టీ అనేది సిద్ధాంతాల పట్ల కట్టుబాటుతో కూడిన పార్టీ.రేవంత్ రెడ్డి పాలనాపరంగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల సంక్షేమం కోసమే. అటువంటి నాయకుడిపై వ్యక్తిగత దాడులు చేయడం తగదు," అని ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.

## ఛత్తీస్ గఢ్‌లో మరో ఎన్ కౌంటర్

**నలుగురు మావోల మృతి**
**బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు**
**మృతులపై రూ.17 లక్షల రివార్డు**
**భారీగా ఆయుధాలు స్వాధీనం**

**ఛత్తీస్‌గఢ్, జై భీమ్ న్యూస్**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. మృతులపై మొత్తం రూ. 17 లక్షల రివార్డు ఉంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు బాసగూడ, గంగలూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దక్షిణ-పశ్చిమ కారిడార్‌లో మావోయిస్టుల కార్యకలాపాలపై నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ ప్రారంభించాయి. నిన్న సాయంత్రం ప్రారంభమైన కాల్పులు రాత్రంతా అడపాదడపా కొనసాగాయి. మృతి చెందిన మావోయిస్టులను హుంగా, లక్కె , భీమే, నిహాల్ అలియాస్ రాహుల్ గా గుర్తించారు. వీరంతా నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందినవారని అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా సిబ్బంది భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఒక ఇన్‌సాస్ రైఫిల్, ఒక .303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఒక బీజీఎల్ లాంచర్, ఒక సింగిల్ షాట్ 315 బోర్ రైఫిల్, ఒక ఏకే-47 ఉన్నాయి. అనేక మ్యాగజీన్‌లు, లైవ్ రౌండ్లు, గ్రనేడ్‌లు, బీజీఎల్ సెల్‌లు, మావోయిస్టు సాహిత్యం, నిత్యావసర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు.



## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

**ఈ ఉదయం పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్**
**సీఎం నివాసంలో బాంబు పెట్టామన్న అజ్ఞాత వ్యక్తి**
**భారీ ఎత్తున తనిఖీలు చేసిన పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్**
**ఏమీ లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం**
**బెదిరింపు కాల్ పై దర్యాప్తు**

**తమిళనాడు, జై భీమ్ న్యూస్**


తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. సుదీర్ఘ తనిఖీల అనంతరం, ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదు. ఇది కేవలం నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ తప్పుడు బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసానికి మాత్రమే కాకుండా, ఇటీవల తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ నివాసానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. అది కూడా తప్పుడు కాల్ అని తేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందన్న కేటీఆర్ విలీనం చేసే ప్రసక్తే లేదని స్పష్టీకరణ ఇది పసలేని వాదన అంటూ వ్యాఖ్యాలు తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు. రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## తిరుపతిలో కింగ్డమ్ ట్రైలర్ లాంచ్... చిత్తూరు యాసలో అదరగొట్టిన విజయ్ దేవరకొండ!



ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ రాయలసీమ యాసలో మాట్లాడి అభిమానులను అలరించారు. విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కింగ్డమ్' ఈ నెల 31వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా తిరుపతిలో నిన్న ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ రాయలసీమ యాసలో మాట్లాడుతూ.. " ఏమి ఎట్లాఉండారు అందరూ..బాగున్నారా..బాగుండాలి..అందరూ బాగుండాలి..అందరం బాగుండాలి..ఈ తూరి నేరుగా మీకాడికే వచ్చినాము..మీ అందరినీ కలిసినాము..ట్రైలర్ లేట్ అయినది. అయినా మీ అందరితో పాటు ట్రైలర్ చూసినాము.. మీ అరుపులు కేకలు వింటుంటే ..శానా అంటే శానా సంతోషంగా అనిపిస్తోంది అబ్బా.. మీ అందరికీ ఓ మాట సెప్పాల. నేను ఏనాడు ఈ మాట బయటకు సెప్పిందే లే. గత ఏడాది నుంచి 'కింగ్డమ్' మూవీ గురించి ఆలోచిస్తుంటే నా తలకాయలో ఒక్కటే తిరుగుతాంది. నా మనసులో గట్టిగా ఒకటే అనిపిస్తోంది. మన తిరుపతి ఏడు కొండల వెంకన్నస్వామి కానీ, ఈ ఒక్కసారి నా పక్కన ఉండి నడిపించినాడో.. చాలా పెద్దోడినై పూడుస్తా సామి.. పోయి టాప్‌లో కూర్చొంటా. ఎందుకంటే ప్రతిసార్లా పారం పెట్టి గట్టిగా పని చేసినా. ఈసారి సినిమాను బాగా చూసుకునేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, పాలెగాడు అనిరుధ్, ఎడిటర్ నవీన్ నూలి ఉన్నారు. వారితో పాటు నిర్మాత నాగవంశీ ఇంటర్వ్యూలు సంపినాడులే. కొత్త పాత భాగ్యశ్రీ బాగా పని చేసింది. ఇంకా చాలా మంది పని చేస్తా ఉన్నారు. ఇక మిగిలింది రెండే. ఆ వెంకన్న స్వామి దయ. మీ అందరి ఆశీస్సులు. ఈ రెండు నాతో పాటు ఉంటే, ఎవరూ మనల్ని ఆపలేరు. నాలుగు రోజుల్లో మిమ్మల్ని అందరినీ థియేటర్స్‌లో కలుస్తా" అని అన్నారు. తమ ప్రాంత, రాయలసీమ యాసలో విజయ్ దేవరకొండ మాట్లాడటంతో అభిమానులు ఉప్పొంగి కేరింతలు కొట్టారు.